తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08 | గురువారం
27 ఫిబ్రవరి 2025
Follow :



# శివోహం..
## ఏడుపాయల వనదుర్గ మాత సన్నిధానం



**బంగారు కిరీటంతో ం**
**వన దుర్గమ్మ దర్శనం**

**పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న జిల్లా కలెక్టర్**

“ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయలలో మహాశివరాత్రి జాతర బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్రం నలుమూలలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి తరలి వస్తున్న లక్షలాదిగా జనంతో మంజీరా నది పాయల్లో వాగులు, వంకలన్ని జనారన్యమయ్యాయి. మహాశివరాత్రి ఉపవాస దీక్షలు పూనిన భక్తులు శంభో శివ శంభో.. శివ శివ శంభో అంటూ అమ్మవారి సన్నిధానంలో ఉపవాస దీక్షలు వదిలడంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

7 మెదక్ జిల్లా బ్యూరో/ పాపన్నపేట, ఫిబ్రవరి 26 (జనం సాక్షి):



# హర హర మహాదేవ శంభో శంకర

## వైభవంగా శివపార్వతుల పల్లకి సేవ ఊరేగింపు

**నారాయణపేటజిల్లాబ్యూరో(జనంసాక్షి):**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కారించుకొని బుధవారం నారాయణపేట మండలంలోని సింగారం జజపూర్ కోటకొండ కొలంపల్లి వివిధ గ్రామంలో పలు కార్యక్రమాలుజరిగాయి. గ్రామంలోని ఈశ్వర్ మందిర్, రామలింగేశ్వర ఆలయం, విశ్వేశ్వరాలయం ,మల్లికార్జున స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈశ్వర్ మందిర్, గట్టుపై వెలిసిన మల్లికార్జునస్వామి ఆలయాల్లో వద్ద పెద్దఎత్తున అభిషేకం, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు రోజుల పాటు సాగే ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బుధవారం ఉదయం మఠం గురునాథ్ స్వామి నివాసం నుంచి బయలుదేరిన శివపార్వతుల పల్లకీ సేవ ఊరేగింపు





. ఉత్సవమూర్తుల పల్లకీ సేవ ఊరేగింపు కార్యక్రమం గ్రామ పురవీధుల గుండా కన్నుల పండువగా నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో, దారి పొడవునా నీళ్లు పోస్తు స్వాగతం పలికారు . భక్తిశ్రద్ధలతో శివస్వాములు ఖడ్గాలు చదువుతూ అలా గట్టుపై మల్లికార్జున స్వామి ఆలయంకు పల్లకి సేవ చేరుకుంది. ఈసందర్భంగా మల్లికార్జున గిరులన్ని శివానామస్మరణతో మార్మోగాయి. భారీ ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు శివానామస్మరణ తో ఉపవాస దీక్షలు చేపట్టారు. శివస్వాములు హైదరాబాద్ నుంచి భారీ ఎత్తున పువ్వులు కొనుగోలు చేసి ఆలయంను సర్వాంగ సుందరంగా అలంకరించారు.



శివదీక్షలు చేపట్టిన శివస్వాములు కుటుంబ సభ్యులతో శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మరుసటి రోజు (గురువారం) ఉదయం మల్లికార్జున స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, మహామంగళహారతి, శివ దీక్షల విరమణ, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గురుస్వాములు, శివస్వాములు, యువకులు, మహిళలు, చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాతా శ్రీ మహదేవుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**
**గుట్ట పైకి నూతన రోడ్డు మార్గం ప్రారంభం**



**నంగునూరు ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** సిద్ధిపేట జిల్లా నంగునూర్ మండలం ఖాతా గ్రామంలో వెలసియున్న శ్రీ మహాదేవ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా గుట్ట పైకి నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్డు మార్గాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహముతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మహా శివరాత్రి రోజున స్వామి వారి ఉపవాస దీక్ష లో ప్రజలందరూ భక్తితో స్వామిని కొలిచి మీ కోర్కెలు నెరవేరాలి అని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాని కోరుకున్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, ఆలయకమిటీఅధ్యక్షులు, మరియుసభ్యులు తదితులున్నారు.

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



**నిజాంపేట్ ఫిబ్రవరి26 (జనంసాక్షి):** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ ఆలయాల్లో మహా శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగానే బల్కంచెల్క తాండవాసులు గతపది సంవత్సరాల నుంచి మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం లోనిగల శ్రీ కొప్పల్ సంగమేశ్వర ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తులు పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ జోగినాథ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు

**భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు**
**భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**

**జోగిపేటఫిబ్రవరి26(జనంసాక్షి):**మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బుధవారం ఉపవాస దీక్షలను చేపట్టిన భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలను కొనసాగించారు. ఉదయమే ఆయా ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళలో ఆలయాలకు వెళ్లి ఉపవాస దీక్షలు ఉన్న భక్తులు ఒక్కపొద్దు ఉపవాస దీక్షలను పండ్లు పలహారాలు తీసుకొని దీక్షను విరమించి మొక్కులు తీర్చుకున్నారు. మున్సిపల్ పట్టణంలోని జోగినాథ స్వామి ఆలయం, శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, సీతారామచంద్రస్వామి ఆలయం, పార్వతీశ్వర ఆలయం, శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం, ప్రభు మందిర్ , ఆయా ఆలయాలు భక్తులతో కిటకిటలా



డాయి. జోగినాథ ఆలయానికి ఉదయం నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారికి అభిషేకాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. జోగినాథ ఆలయం వద్ద భక్తులందరికీ పూజారి మడుపత్తి భద్రప్ప తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. శివరాత్రి పండుగ సందర్భంగా శ్రీ కేతకి భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, వస్త్రాలంకరణ వంటి పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శించుకున్నారు.

## స్మశానంలో శివుడికి ప్రత్యేక అభిషేకం



**నారాయణపేటజిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** నారాయణపేటజిల్లా కేంద్రం లో నీ స్మశాన వాటికలో మంగళవారం అర్ధరాత్రి ఎస్ ఎస్‌కే సమాజ్ యువజన సంఘం సభ్యులు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పరమ శివునికి ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు. మహా శివుడు ప్రజలందరికీ సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్ధించారు. ఈ పూజా కార్యక్రమంలో సభ్యులు విట్టల్ గట్టు సందీప్ కళ్యాణి ప్రకాష్ బస్సు దే అర్జున్ బసుదే తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారలేదు బిఆర్ఎస్ ఎమ్మెల్యే

**నాపైతప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై త్వరలో చర్యలు తీసుకుంటాను**




**గద్వాల్ రూరల్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల నియోజకవర్గ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచానని కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నియోజకవర్గ సమస్యలను వెల్లడించి వెనుకబడిన నియోజకవర్గ అభివృద్ధి కొరకు సీఎం రేవంత్ రెడ్డిని జో.గద్వాల జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావుని మర్యాదపూర్వకంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా మాత్రమే కలిశాను. గద్వాల నియోజకవర్గంలో భారీ సభ ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ఎక్కడ నేను ప్రకటించలేదు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదన్నారు కొందరు వ్యక్తులు నా ఫోటో ఫ్లెక్సీలలో వాడుకున్నారని అట్టి విషయమును కూడా పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికైనా నాపై తప్పుడు ప్రచారాలు ఆపకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రూ.1800 కోట్లతో ఏదుల-ఉల్పర లింక్ కెనాల్

**21 కి.మీ.ల మేర కాలువ పనులు : దుందుభి నదిపై రబ్బర్‌డ్యామ్**

**వనపర్తి,ఫిబ్రవరి26(జనంసాక్షి):**కృష్ణా నదిపై నిర్మించిన పాలమూరు-రంగారెడ్డి పథకం (పీఎల్ఆర్ఎల్ఐ) రిజర్వాయర్లు పలు సాగునీటి పథకాలకు వనరులుగా మారుతున్నాయి. పీఎల్ఆర్ఎల్ఐ లో భాగంగా వనపర్తి జిల్లా ఏదుల గ్రామ శివారులో నిర్మించిన రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఏదుల నుంచి-ఉల్పర దాకా లింక్ పనులకు రూ. 1800.62 కోట్లతో ప్రభుత్వం పరిపాలనపరమైన అనుమతులను మంజూరు చేసింది. ఈ మేరకు నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా జనవరి22న జీవో జారీ చేశారు. ఈ నిధులతోనే పోతిరెడ్డిపల్లి వద్ద దుందుభి నదిపై ముంపు లేకుండా రబ్బర్‌డ్యామ్ కట్టనున్నారు. డిండి ఎత్తిపోతల పథకం కింద ఏదుల నుంచి శివన్నగూడెం రిజర్వాయర్‌కు నీటిని తరలించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే, కచ్చితంగా ఎక్కడి నుంచి నీటిని తరలించాలనే దానిపై తాజాగా మంత్రివర్గ సమావేశంలో స్పష్టత ఇచ్చారు. దీని ప్రకారం, ఏదుల నుంచి 2.525 కి.మీ.ల మేర ఒపెన్ కెనాల్, 16 కి.మీ.ల మేర టన్నెల్, ఆ తర్వాత మరో 3.050 కి.మీ.ల ఒపెన్ కెనాల్ నిర్మించి నీటిని దుందుభి నదిలోకి తీసుకెళ్తారు. అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా నీరు డిండి ప్రాజెక్టుకు చేరుకుంటుంది. ఆ నీటిని మళ్లించేలా పోతిరెడ్డిపల్లి గ్రామం వద్ద రబ్బర్ డ్యామ్ నిర్మిస్తారు. పెండింగులో హెడ్‌వర్క్ పనులు డిండి ఎత్తిపోతలలో ఇప్పటిదాకా ఏడు ప్యాకేజీలకు టెండర్లు పిలిచి పనులు చేపట్టగా, హెడ్‌వర్క్ (ఏదుల-పోతిరెడ్డిపల్లి లింక్) పనులు మాత్రం ప్రారంభించలేదు. డిండి ఎత్తిపోతల ప్రతిపాదన వచ్చిన సమయంలోనే శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్ ద్వారా నీటిని తరలించాలని



భావించారు. ఆ తర్వాత ఏదుల నుంచి తరలించాలనే ప్రతిపాదన కూడా రాగా,గత ఏడాది మార్చి 13వ తేదీన ఏదుల నుంచి పోతిరెడ్డిపల్లి దాకా లింక్‌కు ఆమోదముద్ర వేశారు. ఈ అలైన్‌మెంట్‌కు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్(సీడీవో) కూడా ఆమోదం తెలిపింది. ఈ పథకంలో భాగంగా పోతిరెడ్డిపల్లి వద్ద రబ్బర్ డ్యామ్‌తో పాటు సింగరాజు పల్లి, గొట్టిముక్కల, ఇర్విన్, ఎర్రవల్లి-గోకారం, చింతపల్లి, కిష్టారంపల్లి, శివన్నగూడెంలో రిజర్వాయర్లు కట్టనున్నారు. కాగా, ఈ ప్రాజెక్టుకు మొత్తం 16,030 ఎకరాలకు గాను 12,052 ఎకరాలను సేకరించారు. 60 రోజుల్లో 30 టీఎంసీలు తరలించేలా...రోజుకు 0.5 టీఎంసీల చొప్పున 60 రోజుల్లో 30 టీఎంసీలు తరలించేలా డిండి ఎత్తిపోతల పథకాన్ని చేపడుతున్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కట్టిన ఏదుల రిజర్వాయర్ నుంచి పోతిరెడ్డిపల్లి దాకా పనులేమీ జరగలేదు.

# మహా కుంభమేళలో పాల్గొన్న ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి దంపతులు

**ఉర్కొండ ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ కరాటే అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి దంపతులు పాల్గొని నదిలో పుణ్యస్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా కుంభమేళాలో గత 45 రోజుల నుండి ప్రతిరోజు లక్షలాదిమంది దర్శించుకుని పుణ్య స్నానాలు చేస్తున్నారు. ఇప్పటివరకు 64 కోట్ల మంది భక్తులు దర్శించుకున్నట్లు అంచనా వేశారు. మహాశివ రాత్రి సందర్భంగా భక్తుల రద్దీ దృశ్య ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. ముచ్చర్ల జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మహా కుంభమేళకు రావడం సంతోషంగా ఉంది అని, మన ప్రాంతం అభివృద్ధి చెందాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు పండాలని, రైతన్నలు , రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు.



# శాస్త్రీయ విద్య విధానాన్ని అమలు చేయాలి

## ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ

**వీపనగండ్ల, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ రెండో మహాసభలో వీపన గండ్ల మండల ప్రణాళికను ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని అప్పుడే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా మత కుల సంబంధిత పాఠ్యాంశాలను తొలగించి కుల, మత రహిత నిర్మాణానికి సంబంధించిన పాఠ్యాంశాలను ప్రవేశపెట్టాలని అన్నారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మిస్ చార్జీలు పెంచడంతో పాటు మెరుగైన నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు విద్యను అందించాలని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ విధానాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు టాయిలెట్స్, విద్యార్థులు భోజనం చేయడానికి హాల్ వంటి మౌలిక వసతులను నిర్మించాలని కోరారు. మండల కేంద్రంలో వసతులు సరిగ్గా లేవు కారణంగా కొత్తకోట కు తరలించిన సంక్షేమ వసతి గృహం విద్యార్థులను వెంటనే మండల కేంద్రానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది పాల్గొన్నారు.




# శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 26( జనంసాక్షి):** మునిపల్లి మండలంలోని బుదేరా చౌరస్తాలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు బాలకృష్ణ జోషి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. బుదేరా కు చెందిన భాశెట్టి పద్మమ్మ సిద్దయ్య గుప్త భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



# శివనామ స్మరణంతో మారుమోగిన శివాలయాలు

**సదాశివపేట ఫిబ్రవరి 26(జనంసాక్షి):** మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని ఈశ్వర మార్కండేయ దేవాలయం, శంభు లింగేశ్వరాలయం, శ్రీ భ్రమరామ మల్లికార్జున స్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం వేకువ జామున నుండే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. పరమశివునికి జలాభిషేకం చేసి, పత్రీ,పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శివయ్య దర్శనం కోసం క్యూ లైన్ లో బారులు తీరారు. ఓం నమశ్శివాయ మంత్రంతో ఆలయాలు మారుమోగాయి.



# కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

## ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కురుమ సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

**చేర్యాల, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** కురుమల అన్ని రంగాల్లో ముందుండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్లఅయిలయ్య అన్నారు. బుధవారం కొండవటూర్ గ్రామంలోని సిద్ధులగుట్ట దేవాలయం ఆవరణలో కురుమ సంఘం 2025 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ అయిలయ్య మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా విద్య పరంగాఅన్నిరంగాలలో ముందుకు సాగుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కురుమల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కురుమల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ భానుక శివరాజ్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత-వెంకన్న, సిద్దిపేట జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి అందే నాని కురుమ, రాష్ట్ర నాయకులు అందే బీరన్న, అందే అశోక్, జంగిలి యాదగిరి, మీస సత్యనారాయణ, సూర్న శ్రీశైలం, కాముల్ల అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య, సూర్న శ్రీకాంత్, మీస పార్వతి- సత్యనారాయణ, గొంధ్ల శ్రీనివాస్, చిగుళ్ల రాములు, కదారి నవీన్, రాజు, మల్లేశం, మండల నాయకులు పాల్గొన్నారు.



# పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరును పరిశీలించిన కలెక్టర్

•పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఏర్పాట్లు పూర్తి •జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** మెదక్ జిల్లా పరిధిలో మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహు రాజ్ తెలిపారు. పోలింగ్ 27.02.2025 (గురువారం) ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరగనున్న నేపథ్యం లో బుధవారం మెదక్ ఐ డి ఓ సి లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని అందుకొని, వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా తరలివెళ్లారు. ఈ ప్రక్రియని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయం గా పరిశీలించారు పోలింగ్ ప్రక్రియపై కలెక్టర్ సూచనలు:ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు ఉపాధ్యాయ కాన్స్టెన్సీ21 పోలింగ్ కేంద్రాలు, పట్టభద్రుల -22 పోలింగ్ కేంద్రాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయన్నారు. పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులను నిర్వర్తించాలన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆయన, తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు వంటి అన్ని వసతులు సమర్థంగా అందుబాటులో ఉంచినట్లు తెలి




పారు.ఉపాధ్యాయ ఓటర్స్ -1347, గ్రాడ్యుయేట్ ఓటర్స్-12472 ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తదుపరి నేరుగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ కరీంనగర్ కు వెబ్ కాస్టింగ్ పోలింగ్ సిబ్బందితోపాటు బ్యాలెట్ బాక్సులు తో చేరుకొని సంబంధిత అధికారులకు బ్యాలెట్ బాక్సులు అందజేయగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ నగేష్ , అడిషనల్ ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తూప్రాన్ జయచంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి , డీఈఓ రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

## శివ నామస్మరణతో మారుమోగిన శివాలయాలు





**మక్తల్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** మక్తల్ నియోజకవర్గంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా మక్తల్ పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, శ్రీ ఉమామహేశ్వర ఆలయం, శ్రీ కుంభమేశ్వర స్వామి దేవాలయం, శ్రీ నగేశ్వర స్వామి దేవాలయం, శ్రీ ఈశ్వరాలయం తో పాటు ఊరోర శివాలయాలు వైభవంగా అభిషేకాలు చేయించారు. భక్తులు పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, ఉమామహేశ్వర ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటల నుండి మధ్యాహ్నం వరకు స్వామివారికి ఆలయ అర్చకులు తిప్పయ్య స్వామి, సిద్దరామయ్య స్వామి ఆధ్వర్యంలో మహా రుద్రాభిషేకం చేయించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు చేయించారు. అభిషేకాల సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల శివనామస్మరణతో శివాలయాలు మారుమోగాయి. స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయాల వద్ద భక్తులు క్యూ కట్టారు. దర్శనం కోసం గంట నుండి రెండు గంటల వరకు భక్తులు క్యూలైన్లో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పలువురు భక్తులు మహాశివరాత్రి పురస్కరించుకొని ఉపవాస దీక్షతో శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. రోజంతా శివాలయం వద్ద భక్తుల ఓంకార నాదం శివనామస్మలతో శివాలయాలు గ్రామాలు మారుమోగాయి. ఎక్కడ చూసినా భక్తి భావం ఉట్టిపడింది. పెద్దలు మహిళలు వృద్ధులు కాకుండా చిన్నారులు సైతం ఆలయాలకు తరలివచ్చి పరమశివుడిని దర్శించుకున్నారు. ఆయా ఆలయాల వద్ద స్వామివారి దర్శనం కోసం తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ వేడుకల్లో శ్రీ ఉమామహేశ్వర ఆలయం ఆలయ కమిటీ సభ్యులు వి ఆంజనేయులు, సివి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిరామేశ్వర స్వామికి పూజలు చేసిన అదనపు కలెక్టర్



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** జిల్లాలోని హవెల్ గన్ పూర్ మండలం ముత్తాయి కోట సిద్ధరామేశ్వర స్వామి ఆలయంలో మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ బుధవారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారుమూగాయని తెలిపారు. ముత్తయ్య కోట సిద్ధిరామేశ్వర స్వామి ఆలయం పురాతన ఆలయంగా ప్రజలు స్వామి వారిని కొలుచుకుంటారని అన్నారు. మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులు శివాలయానికి పోటిస్తారని తెలిపారు. అదనం కలెక్టర్ నగేష్ కు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**మహమ్మదాబాద్ ఫిబ్రవరి26 (జనం సాక్షి):** మహమ్మదాబాద్ మండలం వివిధ గ్రామాలలో బుధవారం ప్రత్యేకంగా గాధిర్యాల్ గ్రామంలో శివరాత్రి వేడుకల సందర్భంగా భక్తులతో శివాలయాలు కిటకిట లాడుతున్నాయి తీరక ముక్కులతో శివ స్వాముల ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తులు శివ నామస్మరణ చేస్తూ స్వామిని దర్శించుకుంటున్నారు.భక్తులు కోరిన కోరికలు తీర్చమంటూ తెల్లవారిజామునుంచే భక్తులు శివాలయా లకు చేరుకుని శివునికి ప్రత్యేక పూజలు చేస్తారు.పూజ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## చారకొండ లో ఘనంగా శివపార్వతుల కల్యాణం

**చారకొండ, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కనకదుర్గ దేవాలయంలో బుధవారం కనక దుర్గ అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమైనట్లు ఆలయ అధ్యక్షుడు నారోజు పార్థసారథిచారి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం ధ్వజారోహణం, అమ్మవారికి అభిషేకాలు, తీర్థప్రసాదములు, సాయంత్రం మంగళ వాయిద్యాల నడుమ పార్వతి పరమేశ్వరులను పల్లకిలో ఊరేగించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని ఆలయ అర్చకుడు అనిల్ శర్మ అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హజరై భక్తి శ్రద్ధలతో కనులార తిలకించారు. అనంతరం అమ్మవారి చీరెలు వేలం వేశారు. రాత్రి భక్త బృందంచే భజన కార్య క్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు నారోజు రవిచారి, మట్ట వెంకటయ్యగౌడ్, జెల్ల బాల్ నారి, బోయిన్ పల్లి ఆంజనేయులుగౌడ్, రామస్వామి, చిం తపల్లి యాదయ్య గౌడ్, ఆరేళ్ల బాలచ్చి, జనార్ధన్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి సందర్భంగా ముస్తాబైన ఆలయాలు



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 26 జనం సాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా పట్టణ, మండల, గ్రామాలలో బుధవారం శైవక్షేత్రాల్లో విద్యుత్ దీపాలతో,శివాయస్మరణతో మారుమోగాయి. శివరాత్రి పర్వదిరాన్ని పురస్కరించుకొని దైవ భక్తులు ఉపవాసాలతో దేవుని స్మరించుకుంటూ ఈరోజు రాత్రి కూడా అఖండ భోజనాలతో మరసటి రోజు గురువారం ఉదయం వరకు మేల్కొంటామని జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం పరిధిలోని రామాపురం గ్రామ భక్తులు తెలిపారు. తమ గ్రామంలో మునుపన్నడు లేనివిధంగా ఈ సంవత్సరము కొత్తగా నిర్మించుకున్న ఉమా రామలింగేశ్వర ఆలయంను విద్యుత్ దీపాలతో అలంకరించి శివనామస్మరణతో,గరళాన్ని తన కంఠంలో దాచుకుని మూడులోకాలు కాపాడుతున్న ఆ శంకరుని కరుణ కటాక్షాలు తమ గ్రామంపై ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించేలా ప్రజలందరినీ దీవించాలని ఆ గ్రామ ప్రజలు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శివకేశవ భక్త బృందం, భక్తజనులు పాల్గొని రాత్రి అఖండ భజనలను చేస్తామని వారు తెలిపారు.

## రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** శివరాత్రి పర్వదినం సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి బుధవారం అడ్డాకల్ మండలం కందూరు గ్రామంలో గల స్వయంభు రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయానికి ఎంతో ప్రాశస్తం ఉందని, కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న స్వయంభు రామలింగేశ్వరుని దర్శించుకుంటే ఏకంగా కాశీ విశ్వేశ్వరున్ని దర్శించుకున్నంత పుణ్యం లభిస్తుందన్నారు.కందూరుకు మరో చరిత్ర ఉందని ఇక్కడ ఉన్న కల్ప వృక్షాలు మరెక్కడా లేవని అన్నారు.

## వైభవంగా శివరాత్రి మహెూత్సవాలు





**అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం**

**రాయికోడు, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** మండల పరిధిలోని కుసునూరు పార్వతీ పరమేశ్వర ఆలయంలో బుధవారం అంగరంగ వైభవంగా శివరాత్రి మహెూత్సవాలు నిర్వహించారు. గత ఏడు రోజులుగా దేవాలయంలో సప్తహ భజన కార్యక్రమం కొనసాగించి బుధవారంతో ముగించారు. ప్రతిరోజు వివిధ గ్రామాల భజన భక్తులు, కళాకారులచే భజన కీర్తనలు నిర్వహించారు. దేవాలయంలో ప్రతిరోజు వివిధ గ్రామాల భక్తులతో పాటు ప్రముఖ కళాకారులు నర్సింగ్‌రావు పాటిల్ బృందంచే భజన కీర్తనలు నిర్వహించారు. మంగళవారం రాత్రి కుసునూరు గ్రామం తో పాటు నాగన్పల్లి, కర్చల్, పాంపాడు తదితర గ్రామాల భక్తులు భజన కీర్తన నిర్వహించి జాగరణ చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఉపవాసం ఉన్న భక్తులకు ప్రత్యేకంగా దేవాలయంలో ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రముఖులతో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు భజన మండలి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాస దీక్ష భక్తులకు మైనార్టీ నాయకుల పండ్ల పంపిణీ



**జోగిపేటఫిబ్రవరి26(జనంసాక్షి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని ఉపవాస దీక్షలు ఉన్న భక్తులకు బుధవారం మున్సిపల్ పట్టణ మైనార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి పండ్ల పంపిణీ చేశారు. మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో మైనార్టీ నాయకులు ప్రత్యేక వాహనంలో పండ్లు పెట్టుకొని భక్తులకు ఇంటింటికి వెళ్లి పండ్లు పంపిణీ చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా మైనార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేయడంతో ఆ వార్డు ప్రజలు మైనార్టీ నాయకులను అభినందించారు. ఈపండ్ల పంపిణీ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు చోటుఖాన్, ఖాజా, అక్బర్, మోమీన్, అదిల్, అడ్డు తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**శివ నామ స్మరణతో మార్మోగిన ఆలయాలు**



**చేర్యాల, ఫిబ్రవరి 26(జనంసాక్షి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం పట్టణంతో పాటు గ్రామాల్లో ఆలయాలు అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో శివనామస్మరణతో మార్మోగాయి. భక్తి శ్రద్ధలతో ఉపవాస జాగరణ నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు ఆలయాల్లో రుద్రాబిషేకాలు, మహాలింగార్చన, దీపోత్సవం, లింగోద్భవం చేసి అభిషేకాలతో స్వామివారికి కల్యాణం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**సదాశివపేట ఫిబ్రవరి 26( జనంసాక్షి):** మండలంలోని ఏటిగడ్డ సంఘం గ్రామంలో మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీపార్వతి సమేత సంగమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. మహేష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఉదయం నుంచి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సంగమేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**మల్దకల్ ఫిబ్రవరి26 (జనంసాక్షి):** హరిహరాదుల కొలువైన క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పశ్చిమ భాగంలోని శ్రీ ఈశ్వర ఆలయంలో బుధవారం మహాశివరాత్రి సందర్భంగా అభిషేకాలు, బిల్వార్చనలు జరిగాయి. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో రుద్ర నమక చమకాలతో ఆలయ అర్చకులు అభిషేకాలు నిర్వహించారు.భక్తులు ఉదయం నుండి శివాలయాలలో పూజలు నిర్వహించి ఉపవాస,జాగరణ దీక్షలు చేశారు.రుద్రాచలం గా పేరుగాంచిన మల్దకల్ లో ఈశ్వరుడు తల క్రిందలుగా తపమాచరించి ఆది శిలపై శ్రీమహావిష్ణువు,లక్ష్మీదేవి, వరాహ స్వామి అవతరించేలా చరిత్ర చెబుతున్నది.



# మండలంలో ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**చారకొండ, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** మండలంలోని సిర్సనగండ్ల లోని అయోధ్యనగర్ (గుట్ట) లో రెండవ అపరభద్రాద్రిగా వెలసిన సీతారామచంద్రస్వామి, శివాలయంలో ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో స్వర్గం అంజనేయులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దేరం మురళీదర్ శర్మ, దేరం లక్ష్మణశర్మలు స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయాలు కిటకిటలాడాయి. మండలంలో చారకొండ, తిమ్మాయపల్లి ,జూపల్లి చంద్రయన్ పల్లి తదితర గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు



## రామలింగేశ్వరునికి కోడె దూడ ప్రదానం



**మాగనూర్ ఫిబ్రవరి 26(జనంసాక్షి):** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఒక భక్తుడు రామలింగేశ్వర స్వామి కి కోడె దూడను భక్తితో ప్రదానం చేశాడు.మాగనూరు కు చెందిన బోయ మారెమ్మ ఎల్లప్ప దంపతులు బుధవారం రోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మొక్కుబడిగా పూజారి జంగం ప్రవీణ్ కుమార్ కు కోడెదూడను అందజేశారు.పాడి పంటలు సమృద్ధిగా ఇవ్వాలని ఆ పరమశివుడు దీవెనలు ఆశీర్వాదాలు ఇవ్వాలని వేడు కున్నారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, కృష్ణయ్య ,శ్రీని వాస్, ప్రభు, బాలు గౌడ్ భీమ్ రెడ్డి తదితరులున్నారు.

## శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూర్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి):**
నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం లో జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్న వంగ రాజేశ్వర్ రెడ్డి కీ ఈ సందర్భంగా గ్రామస్తులు మంగళహారతులతో సన్నాయి లతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సారబుడ్ల జనార్ధన్ రెడ్డి, హనుమంతరెడ్డి,వంటేరురాజశేఖర్‌రెడ్డి,మొగుళ్ళమాణిక్యరెడ్డి,యాదగిరి,గ్రామ శాఖ అధ్యక్షులు తేలు శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ రమేష్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మల్లేశం, బల్ద మల్లేశం, కాయిత కృష్ణమూర్తి, శనిగరం రాజు,రంగారెడ్డి, క్రాంతి కుమార్, శ్రీకాంత్, కనకరాజు,ప్రవీణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం



**మల్దకల్ఫిబ్రవరి26(జనంసాక్షి):** మహాశివరాత్రి పురస్కరించుకొని మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో బుధవారం శివపార్వ తుల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది .కల్యాణమహో త్సవం భక్తిశ్రద్ధలతో కనుల పండగగా నిర్వహించారు.నంబి పాండయ్య కళ్యాణ ఉత్సవాన్ని దగ్గరుండి జరిపించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వికరించి అన్నదానం కార్య క్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తూము కృష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి గోపాల్‌రెడ్డి,విక్రమ్ సింహారెడ్డి, పాండు రంగారెడ్డి,ఏకాంబరెడ్డి, బుస్కి కృష్ణమోహన్ రెడ్డి, డీలర్ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివపర్వతుల కల్యాణ మహోత్సవం

**మల్దకల్ ఫిబ్రవరి26 (జనంసాక్షి):** మహాశివరాత్రి పురస్కరించు కొని మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో బుధవారం శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. కల్యాణమహో త్సవంభక్తిశ్రద్ధలతో కనులపండగగా నిర్వహించారు.నంబి పాండ య్య కళ్యాణ ఉత్సవాన్ని దగ్గరుండి జరిపించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వికరించి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తూము కృష్ణారెడ్డి,మాజీ ఎంపిటిసి గోపాల్‌రెడ్డి, విక్రమ్‌సింహారెడ్డి, పాండు రంగారెడ్డి, ఏకాంబరెడ్డి, బుస్కి కృష్ణమోహన్ రెడ్డి, డీలర్ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దేశంలో మూడవ సోమేశ్వర ఆలయంగా చిన్న శంకరంపేట



**చిన్న శంకరం పేట ఫిబ్రవరి 26( జనంసాక్షి):** చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని సోమేశ్వర ఆలయం 54వ వార్షికోత్సవ ములో భాగంగా బుధవారం 151జంటలతో సామూహిక అభిషేకాలు నిర్వహించారు దేశంలో మూడవ సోమేశ్వర స్వామి ఆలయంగా పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని శంకరంపేట తాజా మాజీ సర్పంచ్ రాజిరెడ్డి అన్నారు ఈ సోమేశ్వరాలయం మొదటిది అహ్మదాబాద్ లో రెండవది రిషికేష్ లో ఉండగా మూడవ సోమేశ్వరాలయం చిన్న శంకరంపేట సోమేశ్వర ఆలయం అని రాజి రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

## బిజెపి సీనియర్ నేత మాజీ కౌన్సిలర్ మన్నే కన్నుమూత



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**నారాయణపేట పట్టణంలో బిజెపి సీనియర్ నేత మాజీ కౌన్సిలర్,విశ్రాంత ఉపాధ్యాయులు మన్నే వెంకట్ రాములు బుధవారం పరమ పదించారు.ఆయన చిన్ననాటి నుంచి ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా ,ఉపాధ్యాయునిగా సమాజం కోసం విస్తృత సేవలు అందిం చారు.రాజకీయ నాయకుడిగా స్వాతంత్ర అభ్యర్థిగా కౌన్సిలర్ గా ఎన్నిక అయ్యి బిజెపిలో చేరే ప్రజా సేవలో పరితపిం చారు.పట్టణ బిజెపి అధ్యక్షుడు గా బిజెపి ఎదుగుదలకు విశేష కృషి చేశారు.ఆయన మృతి పార్టీ శ్రేణులకు తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది.ఆయన అంత్యక్రియలు సాయంత్రం కార్యకర్తల అశ్రు నయనాల మధ్య జరిగాయి.ప్రముఖుల సంతాపం మన్నే వెంకట్ రాములు మృతి పట్ల పార్టీ నాయకులు,వివిధ పార్టీల ప్రముఖులు,ఉపాద్యాయులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఎంతో పుణ్యం చేస్తే గాని మహాశివరాత్రి రోజు తనువు చాలించలేరనీ శివరాత్రి పర్వదినం రోజు శివైక్యం చెందిన మన్నే వెంకట రాములు అదృష్టవంతులనీ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, సద్గతులు ప్రాప్తించాలని శ్రద్ధాంజలి ఘటించారు. వెంకట్ రాములు కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

# యువకుడు అదృశ్యం



**వీపనగండ్ల, ఫిబ్రవరి 27 (జనంసాక్షి):**
వీపనగండ్ల గ్రామానికి చెందిన మేస్త్రి స్వాములు, గంగమ్మ దంపతుల ప్రథమ కుమారుడు వీరస్వామి వయసు 35 సంవత్సరాలు అదృశ్యమైనట్లు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై కె. రాణి తెలిపారు. తల్లిదండ్రుల వివరాల ప్రకారం ఈనెల 23 వ తారీఖున స్థానిక శివ స్వాముల వెంట శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి కాలినడకన వెళ్తున్నానని చెప్పినట్లు తెలిపారు. కాలినడకతో శ్రీశైలానికి నేను రాలేనని తిరుగు ప్రయాణంతో గ్రామానికి వెళ్తానని శివ స్వాముల కు తెలిపి తిరుగు ప్రయాణం అయినట్లుగా సమాచారం ఉందని తెలిపారు. కానీ ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు, సోదరులు ఎంత వెతికినా ఆచూకి లభించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్సై కే. రాణి తెలిపారు.

# నేటి ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు



ఎన్నికల అధికారి భూపాల్

**న్యాల్ కల్, ఫిబ్రవరి 26, (జనంసాక్షి):** ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు మండల ఎన్నికల అధికారి, స్థానిక తహసిల్దార్ భూపాల్ తెలిపారు. న్యాల్ కల్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని 398 గురు పట్టభద్రు లు, 25 గురు ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నిమిషం ఆలస్యమైనా ఓటు వేసేందుకు ఎలాంటి అవకాశం లేదని మండల ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ మేరకు ఎన్నికల కేంద్రంలో అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనల మేరకు జహీరాబాద్ డివిజన్ పరిధిలోని అధికారులను సంగారెడ్డి డివిజన్ కు, సంగారెడ్డి డివిజన్ పరిధిలోని ఎన్నికల అధికారులను జహీరాబాద్ డివిజన్ కు మార్చడం జరిగిందన్నారు. స్థానిక సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై చెల్లా రాజశేఖర్ ల పర్యవేక్షణలో భద్రతను ఏర్పాటు చేసినట్లు అధికారి భూపాల్ స్పష్టం చేశారు.

## మహా శివ రాత్రి శివాలయంలో ప్రత్యేక పూజలు

**చిన్న శంకరంపేట్ ఫిబ్రవరి 26(జనంసాక్షి):** మండలంలోని గవ్వలపల్లి గ్రామంలోశివరాత్రి సందర్భంగా శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజల నిర్వహించిన శంకరంపేట తాజా మాజీ జడ్పీటీసీ పట్లోరి మాధవి రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప స్వామి ఆలయంలో వైభవంగా శివపార్వతుల కల్యాణం

**చేర్యాల, ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** మహా శివరాత్రిని పురస్కరించుకొని బుధవారం చేర్యాల పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వేకువ జాము నుంచే ఆలయంలో విశేష పూజలు జరిపించారు. కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తులకు కొంగుబంగారాన్ని అందిస్తున్న మహా శివుడిని హరహర మహాదేవ ఓం నమ శివాయ్య అంటూ పంచాక్షరీ మంత్రంతో ఆలయం మార్మోగింది. పరమశివుడిని భక్తి ప్రపత్తులతో కొలిచేందుకు భక్తులు ఆది దేవుడిని దర్శించుకునేందుకు అయ్యప్ప స్వామి ఆలయనికి క్యూ కట్టారు. ఈ మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పరవశించిపోయారు. భక్తులు శివపార్వతులకు ఓడి బియ్యం సమర్పించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో





భక్తులకు తీర్ధప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు శివలింగానికి అభిషేకం పుష్పాలంకరణ మహామంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని విద్యుద్దీపాల అలంకరణతో అందంగా ముస్తాబు చేశారు. జాగారణ ఉండే భక్తుల కోసం సాంస్కృత కార్యక్రమాలు భజనలు,హరికథలు సంకీర్తనలు నిర్వహించారు. అంతకు ముందు స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు. రాత్రి మహా మంగళహారతి నిర్వహించారు.

# ప్రతిధ్వనించింది శివ నామ స్మరణ







**ఝరాసంగం,ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** హార ..హార.. మహాదేవ శంభో శంకర అంటూ శివ నామ స్మరణతో స్వామి వారిని దర్శించుకొని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. కర్ణాటక, మహారాష్ట్రలతో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. స్వామి వారి దర్శనం కోసం రాత్రి 1 గంటల నుంచే భక్తులు క్యూలో బారులు తీరారు. స్వామి వారి దర్శనం కోసం భక్తులకు 4–5 గంటల పాటు సమయం పట్టింది. కాలి నడకన వచ్చిన శివస్వాములకు ప్రత్యేక క్యూ లైన్ల ఏర్పాటు చేశారు. వారు ఆలయ ఆవరణలో ఇరుముడులను సమర్పించుకోని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారి శివరుద్రప్ప, స్థానిక ఎస్ఐ నరేష్‌లు ప్రత్యేక చొరువ తీసుకున్నారు. జహీరాబాద్ నుంచి ఆర్టీసీ అధికారులు ఝరాసంగంకు ప్రత్యేక బస్సులను నడిపారు. కేతకీలో ప్రముఖల పూజలు...మహాశివ రాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో జిల్లా జడ్జి భవానిచంద్ర, ఎంపీ సురేష్ షేట్కార్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ మంత్రి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు, మాజీ ఎంపీ బీబీ పాటిల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉజ్వల్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అధికారులు,ప్రజాప్రతినిధులు వారికి శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతురావు పాటిల్, నాయకులు ఉదయ్ శంకర్ పాటిల్, శేఖర్ పాటిల్, మహేందర్, మల్లయ్యస్వామి, నవాజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణోత్సవం





మక్తల్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి): మక్తల్ పట్టణంలోని శ్రీ కుంభేశ్వర స్వామి దేవాలయం లో శివరాత్రి మహెూత్సవం సందర్భంగా విశేషంగా శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి. శివరాత్రి సందర్భంగా శ్రీ కుంభేశ్వర స్వామి దేవాలయం నందు వెలసిన బ్రహ్మసూత్ర లింగముకు భక్తులచే స్పర్శ దర్శనం, రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఈ దేవాలయం ప్రత్యేకత ఏంటంటే శ్రీ కుంభేశ్వర స్వామి దేవాలయం వరంగల్ లోని వేయి స్తంభాల గుడి మాదిరిగానే కాకతీయుల నాటి కాలంలో మక్తల్ పట్టణంలో నిర్మించబడ్డ ఏకైక దేవాలయం, అదే కాకుండా మక్తల్ పట్టణంలోనే అతిపెద్ద శివలింగం, బ్రహ్మ సూత్రం శివలింగం కలిగి ఉన్న ఏకైక దేవాలయం. శివరాత్రి సందర్భంగా దేవాలయం లో సాయంత్రం శివ పార్వతుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం దేవాలయంలో ఆలయ కమిటీ అర్చకులచే పార్వతీదేవి శివుని కళ్యాణాన్ని కమణీయంగా నిర్వహించారు. కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయానికి ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కళ్యాణోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. మరోవైపు ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త డి శ్రీనివాస చారి ,ఈ ఉత్సవాన్ని చూసేందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.

## తోటి మిత్రునికి ఆర్థిక సహాయం అందించిన మిత్రబృందం



**నంగునూరు ఫిబ్రవరి26 (జనంసాక్షి):** మండల కేంద్రమైన నంగునూరులోని రామాలయ పూజారి రామాచారి తల్లి పదిరోజుల కిందట అనారోగ్యంతో మర ణించింది. రామాచారితో కలిసి నంగు నూరు ఉన్నత పాఠశాలలో 2003–04 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న మిత్ర బృందం ఈ విషయం తెలిసింది. దీంతో మిత్రులందరు కలసి వెళ్లి బుధ వారం కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు తామంతా కలిసి కుటుంబానికి భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో దాసరి పెంటయ్య, రాగీరు రాజ్ కుమార్, ఇరుకుల్ల రంజిత్, తోట రాధాకృష్ణ, సిరికొండ కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధి లింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ**





**కోహెడ ఫిబ్రవరి 26(జనంసాక్షి):** మండలంలోని గొట్ల మిట్ట గ్రామంలోని శ్రీ వరసిద్ధి లింగేశ్వర స్వామి దేవాలయమును బుధవారం మహాశివరాత్రి పర్వ దినమును పురస్కరించుకొని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా స్థానిక ఆలయ కమిటీ, పూజరులు సాధారంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వామి దయ తో ఈ ప్రాంత ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుభిక్షింగా ఉండాలని కోరుకున్నానని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మండల నాయకులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నంగునూరు మండలంలోని పాలు శివాలయాల్లో వైభవంగా శివరాత్రి వేడుకలు

**బద్దిపడగ, ఖాతా దేవాలయాల్లో హరీశ్‌రావు పూజలు**

**నంగునూరు ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాలలోని దేవాలయాల్లో మహా శివరాత్రి వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. ఖాతా గ్రామంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయం, బద్దిపడగలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయం, నర్మెటలోని ప్రాచీన పంచ కూట శివాలయం, సిద్ధన్నపేటలోని స్వయంభూ సిద్దేశ్వర దేవాలయం, అక్కెనపల్లిలోని బుగ్గ రాజరాజేశ్వరాలయం, నంగునూరులోని శివాలయం, రాజగోపాల పేటలోని శివాలయం, గట్ల మల్యాల, మగ్దూంపూర్ గ్రామాలలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాలలో ఆది దంపతుల కల్యాణ వేడుకలు ఘనంగా వైభవంగా ఆలయాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని శివనామస్మరణతోమార్మోగుతున్నాయి. ఖాతా గ్రామంలోని శ్రీ మహాదేవ స్వామి దేవాలయం, బద్దిపడగలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఖాతలోని మహాదేవ స్వామి గుట్టపైకి నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్డు మార్గాన్ని ప్రారంభించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పూజల్లో పాల్గొన్నారు.



# శివోహం.. ఏడుపాయల వనదుర్గ మాత సన్నిధానం





మెదక్ జిల్లాలోని పాపన్నపేట మండలం నాగసాన్పల్లి గ్రామ శివారు గుండా మంజీరా నదమ్మ తల్లి ఏడుపాయలుగా చీలి ప్రవహిస్తున్న చోట స్వయంభుగ నిలిచిన శ్రీ వన దుర్గ మాత క్షేత్రంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రతి ఏటా జాతర మూడు రోజులు జరుగుతుంది. మొదటిరోజు బుధవారం తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు అర్చకులు శంకర్ శర్మ, పార్థివ శర్మ దుర్గామాతకు అభిషేకం, సహస్రనామార్చన, విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో, బంగారు కిరీటం, నగలతో విశేషంగా అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

**తల్లి దర్శనం తన్మయత్వం:**

మంజీరా నదీ పాయల్లో ఏర్పాటు చేసిన శివుని విగ్రహం, లింగం, గోవుల భారీ సెటింగ్ జాతరకే వన్నె తెచ్చింది. ఆలయ పరిసరాలను పూలవనంలా తీర్చిదిద్దారు. వివిధ రకాల పుష్పాల అలంకరణ, బంగారు కిరీటం తో వనదుర్గామాత శోభాయమానంగా భక్తులకు దర్శనమిస్తున్నారు. వన దుర్గమ్మను దర్శించుకుని భక్తులు తన్మయత్వానికి లోనవుతున్నారు. చల్లంగా చూడమ్మా... వన దుర్గమ్మ తల్లి అంటూ వేడుకుంటున్నారు. ఆలయం కొండల నడుమ రంగు రంగుల ఫ్లోరోసెంట్ లైట్లు అమర్చడంతో ఆలయం ముందు గలగల పారే మంజీరా నదీ పరవళ్లు, కొండలు రాత్రివేళ విద్యుత్ కాంతులతో విరాజిల్లుతున్నాయి.

భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి, నదీ పాయల్లో పుణ్యస్నానమాచరించారు. దర్శనానికి క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. తలానీలాలు ఒడిబియ్యం,బోనాలు, పలు మొక్కులు చెల్లించారు. కానుకలు హుండీలో వేశారు. కొబ్బరికాయలు కొట్టారు. రూ.100 టికెట్ తో ప్రత్యేక దర్శనానికి ఏర్పాట్లు చేశారు. సాయంత్రం భక్తులు ఫలాలని తిని శివరాత్రి ఉపవాస దీక్షను విరమించారు. చల్లంగా చూడమ్మా..దుర్గమ్మ తల్లి అని వేడుకున్నారు. కోటి సూర్య చంద్ర ప్రభ కాంతులతో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చింది. వనదుర్గా క్షేత్రం శోభాయమానంగా విరాజిల్లుతోంది. చిన్నపిల్లల ఆట వస్తువులు, పండ్లు, తినుబండారాల దుకాణాలతో క్షేత్రం కిటకిటలాడింది. పోతంశెట్టి పల్లి నుండి రాకపోకలు ఎక్కువ జరిగాయి. టేకులగడ్డ ప్రాంతం రద్దీ కొనసాగింది. ఆలయ ఈఓ చంద్రశేఖర్ తగు ఏర్పాట్లు చేశారు. నీటి ప్రమాదాలు జరగకుండా ఇనుప జాలి, కర్రలు కట్టి జాగ్రత్తగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వనదుర్గా ప్రాజెక్ట్ వద్ద గజ ఈతగాళ్లు అందుబాటులో ఉన్నారు. జిల్లా పాలన యంత్రాగ అధికారులు విధుల్లో నిమగ్నమాయ్యారు.

**ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వనదుర్గమ్మకు బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ ఈవో చంద్ర శేఖర్ ఘన స్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటుచేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్. వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం ఎర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు.

**ప్రజలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహ**

రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి ఉత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే దేవతగా పిలవబడే వనదుర్గ అమ్మవారి జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోతాయని అని అన్నారు. నేడు వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు ఉండేందుకు భక్తులు చేరుకుంటారని వివరించారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. మంత్రి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, రామయంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చౌదరి సుప్రభాత రావు, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, భరత్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర : కలెక్టర్**

శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల దుర్గ భవాని మాతను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాల సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ఇంతకుముందు జిల్లా కలెక్టర్ కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర జరగాలన్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని నాగసానిపల్లి లో ఉన్న ప్రతిష్టాత్మక మహిమాన్విత ఏడుపాయల జాతర శివరాత్రి మొదలుకొని మూడు రోజులు జరుగుతుందని ఈ జాతరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ట్రాఫిక్, త్రాగునీరు, విద్యుత్, పరిశుభ్రత కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అధికారులు పరిశీలించాలన్నారు. భక్తులందరూ మూడు రోజులు పాటు జరిగే జాతరలో ప్రశాంతంగా దర్శనాలు , ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి , ఆయా శాఖల అధికారులు ఉన్నారు.





**ఏడుపాయల జాతర పై జిల్లా ఎస్పీ నిఘా:**

కొండ కోనల మధ్య అటవీ ప్రాంతంలో వెలసిన వన దుర్గ భవాని జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం ఏడుపాయలలో బందోబస్తు తీరును పరిశీలించారు. రద్దీని గమనించి మధ్యాహ్నం ధ్వజ స్తంభం వద్ద, భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రణాళికతో పని చేయాలని సిబ్బందికీ దిశా నిర్దేశం చేశారు. పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శివన్నామ స్మరణతో మార్మోగిన శివాలయాలు




**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 26(జనం సాక్షి ):** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఆదిదేవుడు ... భోలా శంకరునికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి రోజు ఉపవాస దీక్షతోపాటు అభిషేకం నిర్వహిస్తే భక్తుల కోరికలు తీరుతాయని నమ్మకం. ఈ సందర్భంగా మండల కేంద్రమైన కొల్చారంతో పాటు అన్ని గ్రామాల్లో మహాశివరాత్రి పురస్కరించుకుని ప్రజలు భక్తిశ్రద్ధలతో శివాలయాల వద్ద ఉదయం నుంచి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మండల కేంద్రమైన వీరభద్ర భద్రకాళి రుక్మిణి విఠలేశ్వర విఘ్నేశ్వర శ్రీ ఆంజనేయస్వామి సంహిత ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుండి అర్చనతో ప్రారంభమై సాయంకాలం ఆలయ ఆవరణలో వీరభద్ర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఉచిత పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే శివాలయంలో ఆలయ పూజారి ప్రభాకర్ పంతులు దంపతులు శివలింగానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస శర్మ వేదమంత్రోచ్చరణల మధ్య శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు.

# భారీ మెజార్టీతో నరేందర్ రెడ్డి విజయం ఖాయం



**కౌడిపల్లి ఫిబ్రవరి 26, ( జనంసాక్షి ) :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాస్ రావు, ముందుగా మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ తరపున మహాశివరాత్రి పండగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు, శ్రీనివాస్ రావు మాట్లాడుతూ... ఈనెల 27 గురువారం రోజున జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మెదక్ జిల్లా - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ - నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరపున బరిలో నిలిచి విద్యార్థులకు మంచి బోధన అందించి ఉపాధ్యాయునిగా అనుభవము కలిగి ఎన్నో విద్యా సంస్థలు నడుపుతూ... వేల మంది విద్యార్థులకు ఆయన విద్యాసంస్థల్లో ఉద్యోగం కల్పించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లిన ఘనత ఆల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి, దక్కిందని అన్నారు. వెనుకబడిన మెదక్ జిల్లాని ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన యూనివర్సిటీని ప్రారంభించబోతున్నారని, అలాగే ఐఐటి సెంటర్ ని కూడా ప్రారంభించబోతున్నారని అన్నారు, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ కొనసాగే విధంగా బాధ్యత తీసుకుంటారని అన్నారు. గ్రాడ్యుయేట్ చేసి ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఆల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి, మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అన్నారు. మీరు వేసే ఒక్క ఓటుతో ప్రతి ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించడమే కాకుండా దూర ప్రాంతాలకి వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేసి విద్యను అభ్యసించే అవసరం లేకుండా మెదక్ జిల్లా కి మరెన్నో ఉన్నత విద్యాసంస్థలను తీసుకొస్తారని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్టోరి శ్రీనివాస్ రావు తో పాటు మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, చార్ల శ్రీనివాసరావు, రైలాపూర్ గ్రామ అధ్యక్షుడు కుమ్మరి రాములు, ఉపాధ్యక్షుడు పోచగౌడ్, నాగ్సన్ పల్లి శ్రీనివాసరావు, కన్నరం మాజీ ఉపసర్పంచ్ ఫారూఖలి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రమేష్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు వడ్ల నితీష్ కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సంపాదన కోసం కాదు.. సర్వీస్ కోసమే వస్తున్నా..!



## ఉద్యోగ ఉపాధ్యాయ బంధువులారా ఎమ్మెల్సీగా ఆశీర్వదించండి...

- **మీ సమస్యలన్నింటికీ పరిష్కార మార్గాలు చూపిస్తా..**
- **ఎమ్మెల్సీ నిధులన్నీ ఉపాధ్యాయ, అధ్యాపక విద్యారంగ క్షేత్రానికే ఖర్చు చేస్తా**
- **మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆదరించండి : మల్క కొమరయ్య విజ్ఞప్తి**

కరీంనగర్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)

**ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించడంలో** తానూ సైనికుడిలా పనిచేస్తానని, వారి ఆత్మగౌరవ గొంతుకగా నిలుస్తానని కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య అన్నారు. కొన్ని సంవత్సరాలుగా వివిధ డిమాండ్లు నెరవేరక అనుభవిస్తున్న వేదనకు పరిష్కార మార్గాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. నేడు పోలింగ్ సందర్భంగా ఉపాధ్యాయ, అధ్యాపకులకు తాను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నానని, గత పరిస్థితులన్నీ గమనించుకుని ఓటు వేయాలని కోరారు.

**సర్ నమస్తే.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఎలా సాగింది...?**

**కొమరయ్య :** నమస్తే మిత్రమా.. ఎన్నికల ప్రచారం బాగానే సాగింది. ఎక్కడికెళ్లినా ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి మంచి స్పందన కనిపిస్తున్నది. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఇప్పటికే విస్తృతంగా పర్యటించాను. ఏ టీచర్ ను కలిసినా.. వారి సమస్యలు నా దృష్టికి తీసుకువస్తున్నారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే.. మండలిలో వాటిపై పోరాడుతాననే భరోసా వారికి ఇస్తూ.. ముందుకు కదులుతున్నాను.

**మీకు ఎవరితో పోటీ అనుకుంటున్నారు..?**

**కొమరయ్య :** అవును పీఆర్టీయూ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కానీ ఉపాధ్యాయ, అధ్యాపక లోకం వీరిద్దరినీ నమ్మడం లేదు. ఆరేండ్లు సమయం ఇచ్చినా టీచర్ల సమస్యలపై సర్కారుతో పోరాడకుండా ఉన్న రఘోత్తం రెడ్డి అభ్యర్థిత్వాన్ని టీచర్లు బలపరచడం లేదు. పైగా ప్రభుత్వం317లాంటి చీకటి జీవో తెస్తున్న సందర్భంలో ఆయన ప్రశ్నించకుండా.. సర్కారు అడుగులకు మడుగులొత్తారు. ఈ ఎన్నికల్లో ఆయనకు ఎవరూ ఓటు వేసే పరిస్థితి లేదు. మరో వ్యక్తి వంగ మహేందర్ రెడ్డి గురించి చెప్పాలంటే.. ఆయన రియలెస్టేట్ దందా కోసం పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి వదిలి.. బాగా డబ్బులు కమాయించి పీఆర్టీయూ నుంచి కోట్లు ఖర్చు పెట్టి టికెట్ తెచ్చుకున్నాడనే చర్చ నడుస్తున్నది. స్వయంగా పీఆర్టీయూ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన రఘోత్తం రెడ్డే ఈ విషయాన్ని మొన్నా ఈ మధ్య ప్రెస్ క్లబ్‌లో చెప్పారు. వంగ మహేందర్ రెడ్డి పీఆర్టీయూ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డికి రూ.12 కోట్లు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నాడని, ఆ డబ్బులతో ఆయన నల్గొండ ఖమ్మం వరంగల్ స్థానం నుంచి ఎమ్మెల్సీగా బరిలో ఉన్నారని ఆరోపించారు. అట్లాంటి వ్యక్తిని టీచర్లు ఎలా నమ్ముతారు?






**ఏండ్ల చరిత్ర ఉన్న పీఆర్టీయూపై అవినీతి ఆరోపణలపై ఏమంటారు?**

**కొమరయ్య :** సంఘమేదైనా నేను గౌరవిస్తాను. మీరు అన్నట్టుగానే పీఆర్టీయూ పెద్ద సంఘంగా గుర్తింపు పొందిన మాట వాస్తవం. అయితే ఒకప్పటి విలువలు, నిజాయితీ, టీచర్ల సమస్యలపై చిత్తశుద్ధి ఇప్పుడు ఆ సంఘం రాష్ట్ర నాయకత్వంలో లేదు. ఇటీవలి అవినీతి ఆరోపణలే దానికి ఉదాహరణ. సంఘంలోని మెజార్టీ సభ్యుల మనోభావాలకు, ఆలోచనలకు ఏ మాత్రం గౌరవం ఇవ్వనప్పుడు.. ఆ సంఘం నాయకత్వంపై సభ్యులకు విశ్వాసం పోతుంది. ఇప్పుడు ఆ సంఘానికి గత 60 రోజుల నుంచి అధ్యక్షుడే లేరు. అందుకు సరైన వ్యక్తికే ఓటు వేయాలని పీఆర్‌టీయూ సభ్యులు కూడా నిర్ణయానికొచ్చారు. వంగ మహేందర్ రెడ్డి సోదరుడు ఎమ్మార్వో సంఘం రాష్ట్ర బాధ్యుడిగా ఉన్న రవీందర్ రెడ్డి అధికారిక దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులందాయి. పైగా అఫిడవిట్‌లో తన ఆస్తులు రూ. 1.19 కోట్లుగా పేర్కొన్న వంగ మహేందర్ రెడ్డి.. రూ.12 కోట్లు ఖర్చు పెట్టి టికెట్ ఎలా కొనుక్కున్నారనే చర్చ పీఆర్టీయూలో సాగుతున్నది.

**గత నేతల మాదిరిగానే మీరూ ఉండరని నమ్మకమేంటీ..?**

**కొమరయ్య :** మంచి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు ఉపాధ్యాయులందరికీ సమాధానం తెలియాలి. బీజేపీ నన్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. తపస్ సహా15 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు నాకు సంపూర్ణ, స్వచ్ఛంద మద్దతు ప్రకటించాయి. ఒక్క అవకాశం ఇస్తే.. బీజేపీ ఎమ్మెల్సీగా మండలిలో టీచర్ల సమస్యలపై కొట్లాడుతా. బీజేపీ ఎమ్మెల్యే కానీ, ఎంపీ కానీ, ఎమ్మెల్సీ కానీ తనను గెలిపించిన పార్టీని కాదని అధికార పార్టీలో చేరడం జరగనే జరగదు. పైగా బీజేపీ ఉపాధ్యాయ సమస్యలపై గత సర్కారుతో తెగించి కొట్లాడింది. స్థానికత కోసం మనం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణలో టీచర్లు వారి సొంత జిల్లాలో స్థానికేతరులుగా మారారు. గత సర్కారు తెచ్చిన 317 చీకటి జీవో రద్దు కోసం బీజేపీ ఎన్నో పోరాటాలు చేసింది. మండలిలో లేనప్పుడే ప్రజాక్షేత్రంలో టీచర్ల కోసం కొట్లాడినం.. రేపు మండలికి వెళ్తే తప్పకుండా టీచర్ల సమస్యలపై గొంతెత్తుతాం.

**మీరు గుర్తించిన అంశాలపై చివరగా ఏం చెప్తారు..?**

**కొమరయ్య :** ఉపాధ్యాయులను కలిసినప్పుడు ఎక్కువ మంది పీఆర్సీ, డీఏల పెండింగ్, బిల్లుల బకాయిలు, రిట్మెర్మెంట్ బెనిఫిట్స్, హెల్త్ కార్డులు, 317 జీవో, సీపీఎస్ రద్దు, కామన్ సర్వీస్ రూల్స్ లాంటి ప్రధాన సమస్యల గురించి చెప్పారు. కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ స్కూల్స్, పాలిటెక్నిక్, సింగరేణి ఉమెన్స్ కాలేజీలు.. ఇలా భిన్న రకాల స్కూళ్లలో పని చేస్తున్న టీచర్లు, అధ్యాపకులకు భిన్న సమస్యలు ఉన్నాయి. ఉరెగ్యులరైజేషన్, పే స్కేలు అమలు వంటి కొన్ని ఆర్థికపరమైనవి, కొన్ని ఆర్థికేతర సమస్యలు ఉన్నాయి. ఇలాంటి అన్ని సమస్యలపై నాకు సంపూర్ణ అవగాహన ఉన్నది. వాటి పరిష్కారానికి నా దగ్గర స్పష్టమైన ప్రణాళిక ఉంది. ఎమ్మెల్సీగా నన్ను గెలిపిస్తే.. ప్రతి జిల్లాలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా. ఎమ్మెల్సీ నిధులను ఉపాధ్యాయ, అధ్యాపక విద్యారంగ క్షేత్రానికి మాత్రమే ఖర్చు పెడతా. నేను సంపాదన కోసం రావడం లేదు. సర్వీస్ కోసం మాత్రమే వస్తున్నా. ఉద్యోగ, ఉపాధ్యాయ బంధువులారా నన్ను ఎమ్మెల్సీగా ఆశీర్వదించి, పెద్దల సభకు పంపండి. **మీ సేవకుడిగా పని చేస్తా..!**

# మార్పు రావాలంటే కొమరన్న గెలవాలె..!

**కరీంనగర్ (జనంసాక్షి) :** కరీంనగర్– ఆదిలాబాద్– నిజామాబాద్– మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో టీచర్ల, లెక్చరర్లు మార్పు కోరుకుంటున్నారు. ఇప్పటివరకూ ఆ స్థానంలో కేవలం పీఆర్టీయూ సంఘానికి చెందిన నేతలే ఎమ్మెల్సీగా ఎన్నిక అవుతూ వచ్చారు. అయితే, వాళ్లు టీచర్ల సమస్యలను ప్రభుత్వాల వద్ద తాకట్టు పెట్టి, పరిష్కారం చేయలేదనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో 'కరీంనగర్' టీచర్ సెగ్మెంట్ లో మార్పు రావాలి.. మల్క కొమరన్న గెలవాలే అనే నినాదంతో సోషల్ మీడియాలో ప్రచారం సాగించారు.

బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమరయ్య పోటీ చేస్తున్నారు. ఆయనకు తపస్ తోపాటు, బీసీటీఏ, టీసీపీఎస్ఈఏ, మోడల్ స్కూల్ టీచర్ల సంఘం, టీపీటీయూ, హెడ్మాస్టర్ల సంఘం, టీటీయూ ..ఇలా సుమారు 20 సంఘాలు మద్దతు ఇస్తున్నాయి. ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని సర్కారు, ప్రైవేటు, గురుకులాలు, జూనియర్, డిగ్రీ కాలేజీలు,



మోడల్ స్కూళ్లు, కేజీబీవీల్లోని టీచర్లను కలుస్తూ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. వీరికితోడూ బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీ.. ఇతర సంఘ్ అనుబంధ సంఘాల నేతలు ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు. ఈ క్రమంలో టీచర్ల సమస్యలు ఆయనకు వారు ఏకరువు పెట్టారు. గతంలో ఎమ్మెల్సీలుగా గెలిచిన వారంతా టీచర్ల సమస్యలను పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఎవ్వరు గెలిచిన అధికార పార్టీకి మద్దతుగా మారిపోయారు. ఈ క్రమంలో డైరెక్ట్ గా ప్రతిపక్ష పార్టీ బీజేపీ నుంచి పోటీలో ఉన్న మల్క కొమరయ్య వైపు టీచర్లు చూస్తున్నారు. గతంలో జీవో 317 వచ్చిన సమయంలో దానికి వ్యతిరేకంగా,అప్పటి బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ బండి సంజయ్ పెద్దఎత్తున పోరాడారు. ఇవన్నీ గుర్తుచేసుకుంటున్నారు. ప్రస్తుతం పీఆర్టీయూ నేతలు ముగ్గురు పోటీలో ఉండటంతో.. వారిని గెలిపించినా పెద్దగా ఉపయోగం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యారంగంలో, టీచర్ల బతుకుల్లో మార్పు రావాలంటే మల్క కొమరయ్య గెలవాల్సిందేనని టీచర్లు భావిస్తున్నారు.

**బీసీ వాదంతో మరింత లాభం..**

ప్రస్తుతం రాష్ట్రంలో బీసీ వాదం బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో బహుజన వాది, బీసీ నేత మల్క కొమరయ్య విజయానికి ఇది కూడా దోహద పడే అవకాశం కన్పిస్తోంది. ఇప్పటికే బీసీ సంఘాల నేతలు, బీసీ టీచర్ల సంఘాలు, ఎస్సీ ఎస్టీ టీచర్ల సంఘాలు ఆయనకు మద్దతు ప్రకటించి, ప్రచారాన్ని కొనసాగించాయి. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఈ వాదం బలంగా వ్యాప్తిచెందింది. బీసీ సంక్షేమ సంఘాలతో సహా యువజన సంఘాల వరకూ బీసీ అభ్యర్థుల గెలుపును ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. దీనికితోడు టీచర్ల మద్దతు కూడా బలంగా ఉండటంతో మల్క కొమరయ్య అన్నింటా ముందంజలో ఉన్నట్టు సర్వేలతో పాటు సర్వత్రా అభిప్రాయాలు ఉన్నాయి.

**సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం**

**సర్కారును ప్రశ్నించాలంటే కొమరన్నే సరైనోడు**

**గత ఎమ్మెల్సీలంతా సర్కారుకు అంటకాగినోళ్లేనని అభిప్రాయాలు**